
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

## సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 34 | 07-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



## విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతాం

### మంత్రి కందుల దుర్గేశ్

పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా విప్లవాత్మక మార్పులకు నాంది పలు కుతామని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ విజయవాడ భవానీపురంలోని హరిత బెరం పార్కులో ఈరోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవికు మార్ తో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తదితర అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకున్న మొట్టమొదటి వ్యక్తి సీఎం చంద్రబాబు అని కొనియాడారు. అలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సామాన్యుడి జీవితంలో మార్పు తెచ్చేందుకు విద్యావంతుడైన రవిని సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ గా నియమించడం ముదావాహ మని పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవి కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి దుర్గేశు ్క కృతజ్ఞతలు తెలిపారు.

## కురుపాం ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యమే

### పీసీసీ చీఫ్ షర్మిల



సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు, కడుపుకు బుక్కెడు అన్నం పెట్టలేని దిక్కుమాలిన పాలన సీఎం చంద్ర బాబుది అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ తీరు పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్టు ఉందని తెలిపారు. కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని సూచించారు. పాలన వైఫల్యంతో ముక్కు పచ్చులారని బిడ్డలను పొట్టన పెట్టుకున్నం దుకు సిగ్గుపడాలని పేర్కొన్నారు. 128మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రి పాల య్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్య మేనని పేర్కొన్నారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున వైద్యాన్ని నేస్తం పరిహారం అందించాలని సూచించారు. చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం గాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరి పించాలని పేర్కొన్నారు.

## ఏపీఆర్సీఈటీ నోటిఫికేషన్ విడుదల




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు బిగ్ అలర్ట్ జారీ అయింది. ఏపీ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (APRCET 2024-25) నోటిఫికేషన్ ను విడుదల చేశారు. దీంతో పీహెచ్ కోర్సులకు అడ్మిషన్లు ఇవ్వనున్నారు. ఈ నోఫికేషన్ ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ పీహెచ్ ప్రోగ్రామ్లకు హయ్యర్ ఎడ్యుకే షనల్ ఇన్స్టిట్యూషన్స్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూనివర్సిటీలు సహా)లో ప్రవేశానికి ఈ పరీక్ష నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన పరీక్షలు 03-11-2025 నుంచి 07-11-2025 వరకు జరుగుతాయని అధికారులు తెలిపారు. ఈ అప్లికేషన్లను అర్హత గల అభ్యర్థులు 07-10-2025 నుంచి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం https://cets.apsche. ap.gov.in వెబ్సైట్ లేదా.. సంబంధిత యూనివర్సిటీ వెబ్సైట్లను చూడవచ్చని అధి కారులు సూచించారు.

## గోపాలగౌడ స్ఫూర్తి.. మా పోరాటానికి బలం

### ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జస్టిస్ గోపాలగౌడ పుస్తకం ఆవిష్కరణ



జనసేన సిద్ధాంతాలు, విలువలను జస్టిస్ వి. గోపాల గౌడ గౌరవించారని, అందుకే చాలా పరిస్థితుల్లో మేము చేసిన పోరాటాల్లో ఆయన పాల్గొన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. భూ సేకరణ చట్టంపై, నల్లమల యురేనియం తవ్వకాలపై కావొచ్చు, అలాంటి సమావేశాల్లో ఆయన ఇచ్చిన దిశానిర్దేశం మా పోరాటానికి బలంగా మారిందన్నారు. బెంగళూరులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ ఈ రోజు పర్యటించి చిక్ బళ్లాపూర్ అమృత మహెూత్స వంలో పాల్గొన్నారు. జస్టిస్ గోపాల గౌడ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ గోపాల గౌడ హైకోర్టు తీర్పుని కొట్టివేస్తూ కార్మికుడికి అక్రమ తొలగింపునకు పరిహారం బదులు ఉద్యోగం పునరుద్ధరణ తప్పనిసరి అని తీర్పునిచ్చారు. కార్మికుడికి ఉద్యోగం అంటే కేవలం జీతం కాదు, అది అతని గౌరవం, భద్రత అని నిరూపించారని కొనియాడారు.



## టమాట రైతులను ఆదుకుంటాం

### మంత్రి అచ్చెన్నాయుడు భరోసా



టమాట రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నా యుడు ఒక ప్రకటనలో హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్లో ఆదివారం టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయని తెలిపారు. 30నుంచి 40మెట్రిక్ టన్నులు మించి పత్తికొండ మార్కెట్ సరుకు రాదని, దసరా సెలవులు కావడంతో మరో 10 టన్నులు అదనంగా చేరుకుందని తెలిపారు. రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించా రని ఆరోపించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమా టాలను వివిధ రైతు బజార్లకు పంపించామని తెలిపారు. ఈ రోజు పత్తికొండ మార్కెట్ లో టమాటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్ కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు సరుకు ఎగుమతి వర్షాల వల్ల తగ్గిందని దీంతో అమ్మకాలు మందగించాయని తెలిపారు. ఆదివారం రాప్తాడు మార్కెటికి 3 వేల మెట్రిక్ టన్నులు రాగా అందులో కేజీ టమాట గరిష్టంగా రూ.18, కనిష్టంగా రూ.9 పలికిందని తెలిపారు.



## ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి

### టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్తో మంత్రి లోకేశ్ భేటీ

టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ముంబయిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విశాఖపట్నంలో రాష్ట్ర అగ్రనేతల సమక్షాన ఈ నెలలో నిర్వహించనున్న టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్య క్రమానికి హాజరుకావాల్సిందిగా కోరారు. టాటా పవర్ రెన్యూవబుల్స్ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రూఫ్టాప్ సోలార్ అభివృద్ధి చేసే ప్రక్రియలో ప్రభుత్వంతో కలిసి పనిచేసే మార్గాన్ని అన్వే షించాలని, రాష్ట్రంలో సెల్, మాడ్యూల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. లాజిస్టిక్స్, చమురు, ఖనిజాలు, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో పేరెన్నికగన్న ట్రాఫిగురా ఇండియా సీఈవో సచిన్ గుప్తాతో లోకేశ్ ముంబయిలో భేటీ అయ్యారు. భారత్ లో ఏపీ ప్రధాన బియ్యం ఉత్పత్తిదారు మాత్రమే గాక, దేశంమొత్తం మీద 70శాతం రొయ్యలు ఏపీలోనే ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు.

## నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు.. రెండు విడతల్లో పోలింగ్




హార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది . కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు.



## జగన్ పాలనలో పోలవరం విధ్వంసం

### మంత్రి నిమ్మల రామానాయుడు

జగన్ పాలనలో పోలవరం విధ్వంసమైందని రాష్ట్ర జలవన రుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని కఫలం చేసిన వారిని అరెస్ట్ చెయ్యాలి



**దళిత, బహుజన నాయకులు డిమాండ్**

కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి

చిత్తూరుజిల్లా జీడి నెల్లూరు వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ఘటనపై రాష్ట్రములోని బహుజనులు. ఈఘటనను ఖండిస్తూ కనిగిరి లోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బహుజన నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గవిగ్రహానికి నిప్పంటించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని నినాదాలతో నిరసన తెలిపి విగ్రహానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా అంబేద్కర్ వారసులు మాట్లాడుతూ విగ్రహనీ ధ్వంసం ఒక పిరికి పందా చర్య అని అన్నారు. ఇది కేవలం విగ్రహంపై దాడి కాదు, సామాజిక న్యాయం మరియు సమానత్వం పట్ల ఉన్న అంకితభావంపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణం స్పందించి, బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురవయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, పూలే సేవా సమితి నాయకులు దేవపూరీ వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది చింతగుంట్ల కిషోర్, ఉపాధ్యాయులు సుబ్బారావు, మాలలు జేఏసీ నాయకులు కొటికల బాలబాదుర్ల, కోమిటిగుంట్ల బాబురావు, స్వర్ణ యానది, ఉపాధ్యాయులు రాములు, కుదారి కొండయ్య పోస్ట్మాస్టర్ రిటైర్డ్, జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, ధర్మేంద్ర, దమ్ము శ్రీనివాసులు, మధు, కొటికల అంజి, నూక తోటి నాగరాజు, పాల్గొన్నారు.

# పార్టీ వ్యవస్థాపకుడిని మరచిన దేశం నేతలు!?

అరకులోయ ప్రజలకి చేరువ ప్రతినిధి

రాష్ట్ర పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ పెట్టి, పాలన అందించి, అనేకమంది నేతలకు పగ్గాలు కట్టబెట్టిన వ్యవస్థాపకునీ నేడు నేతలు పట్టించుకోవడం లేదంటే పార్టీ వ్యవస్థాపకుని పట్ల ఎంత గురుభక్తి ఉందో ఇట్టే అర్థమవుతుంది. జయంతి వర్ధంతి వేడుకల రోజు పూలమాలలు వేసి స్వీట్లు పంచి మమ అనిపిస్తున్న నేతలు ఆ నేత విగ్రహాన్ని కనీసం పట్టించుకోకపోవడం చూస్తుంటే అల్లూరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతలు పార్టీ వ్యవస్థాపకుడైన నందమూరి తారక రామారావు పట్ల ఎంత గురుభక్తి చూపుతున్నారో ఇట్టే అర్థమవుతుంది.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గురుభక్తిని నాడు చాటుకున్నారు. నేడు అదే విగ్రహం ఎండకు ఎండి వానకు తడుస్తూ నిర్మాణస్య ప్రాంతంలో బిక్కు బిక్కుమని ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నేతలు పట్టించుకోకపోవడం చూస్తుంటే పార్టీ వ్యవస్థాపకుడు పట్ల ఎంత శ్రద్ధ చూపుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. అరకు ప్రాంతంలో నిర్మానుస ప్రాంతంలో విసిరి పడేసినట్లున్న విగ్రహానికి పైన కప్పులు, పెచ్చులు రాలిపోయి నామ రూప లు చెరిగి పోయి శిథిలా వాస్త విగ్రహంల దర్శనమిస్తుంది. అరకు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న దొన్నుదొర ఇంటికి కుతవేటు దూరం లో ఉన్న నీ విగ్రహానికి పక్కనే రహదారి ఉండడం రోజు అదే రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలకు ఈ విగ్రహం దుస్థితి కనిపించకపోవడం దురదృష్టకరం. ఎన్టీఆర్ పూర్వఫలాలు అనుభవవిస్తూ, విలాస వంత మైన జీవితాలు గడుపుతూ, అద్దాల మేడలో నివసిస్తూ, నచ్చిన రంగులు బట్టలు ,నచ్చినా ఆహరం తింటూ తెలుగుదేశం పార్టీ నేతలుగా చెప్పుకుంటున్న నాయకులకు పార్టీ వ్యవస్థాపకుని విగ్రహం పరిస్థితి కనిపించకపోవడం బాధాకరం. ఆ మహనీయుడు పూర్వ ఫలాలు అనుభవిస్తుఉంటే తక్షణమే చర్యలు తీసుకుని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం పై శ్రద్ధ చూపించి విగ్రహాన్ని సరి చేసి పైన రేకులు ఊడిపోయిన పెచ్చులు శు భ్రపరిచి విగ్రహాన్ని తీర్చిదిద్దాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సైతం విగ్రహం దుస్థితి ఇక్కడ దయానియంగా ఉందంటే



పార్టీ వ్యవస్థాపకుని పై నేతలు ఎంత గురుభక్తి చూపుతున్నారో తేటతెల్లమవుతుంది. ఇప్పటికైనా కూటమి నేతలకు కనువిప్పు కలిగితే విగ్రహాన్ని అభివృద్ధి పరుస్తారని ఈ ప్రాంతీయులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.

# జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు అవగాహన

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

డైరక్టర్ ఆఫ్ కాలేజీయెట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సోమవారం జిఎస్టి పై ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ ఆధ్వర్యంలో కామర్స్ డిపార్ట్మెంట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తగ్గిన జీఎస్టీ తో పేద, మధ్యతరగతి, వ్యవసాయ, వ్యాపార, విద్యా, వైద్య రంగాల వారికి ఎంతగానో మేలు జరుగుతుందని, నూతనంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ పై సామాన్యులు అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు మరియు సిబ్బందికి గల అనేక సందేహాలను గూర్చి చర్చించి వారికి ఒక అవగాహన కల్పించారు. జీఎస్టీ స్లాబులు లో వచ్చిన మార్పులు తద్వారా చేకూరే ప్రయోజనాలు వినియోగదారులకు, వ్యాపార వర్గాలకు చేకూరే వివిధ రకాల ప్రయోజనాల ను ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఇందులో కామర్స్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు జీఎస్టీ సంస్కరణ పై వివరించారు. ఇందులో జీఎస్టీ స్థానిక వార్డు-2 నోడల్ ఆఫీసర్, కొండమ్మ వార్డ్-2 సచివాలయం



అడ్మిన్, బలరామి రెడ్డి కూడా పాల్గొని విద్యార్థుల సందేహాలను తీర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ఫలితాలు పేద,మధ్యతరగతి వర్గాలకు సంపూర్ణంగా ఉపయోగపడాలన్నారు. అందుకోసమే సభలు,సమావేశాలతో, ప్రచార పత్రాలతో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి కృషి చేయాలన్నారు.

# కీలక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు

చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు, చీమకుర్తి పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు గుర్తించే జాగిలాలు చీత, మాగ్గీ) మరియు బాంబ్ స్క్వాడ్ బృందాలతో పాటు స్థానిక ఒంగోలు, చీమకుర్తి పోలీస్ అధికారులతో కలసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ పార్సిల్ పాయింట్, ఓల్డ్ మార్కెట్ సెంటర్, కర్నూల్ రోడ్, నెల్లూరు బస్టాండ్ పరిసరాల్లో ఉన్న డార్మిటరీలు, అలాగే ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, లగేజీలు పార్కింగ్ ప్రదేశాలను తనిఖీ చేశారు.ఇదే విధంగా చీమకుర్తి ఆర్టీసీ బస్టాండ్, ఆసుపత్రులు గ్రానైట్ ఫ్యాక్టరీల పరిసర ప్రాంతాలను కూడా డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు, నేర నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ



ఉంటుందని, ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యమన్నారు. ఈ తనిఖీలో చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఒంగోలు టాస్క్ ఫోర్స్ ఎస్సై చెంచయ్య, స్పెషల్ పార్టీ సిబ్బందిసిబ్బంది పాల్గొన్నారు.


# నేడు డిజిటల్ బుక్ పోస్టల్ ఆవిష్కరణ



- పార్టీ నాయకులు భారీసంఖ్యలో పాల్గొనాలి
- వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి దద్దాల

(కనిగిరి ప్రజలకు చేరువ) వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు నేడు అనగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కనిగిరి స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ ఉంటుందని నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీలు, జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయితీ పార్టీ అధ్యక్షులు మండల, గ్రామ స్థాయి లలో వివిధ అనుబంధ విభాగాలు అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న నారాయణ అన్న అభిమానులు సోషల్ మీడియా సభ్యులు,పార్టీ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమలో పాల్గొనాలని కోరారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులుగా రంగనాయకులు


NATIONAL HUMAN RIGHTS COUNCIL (NHRC)
REGISTERED BY NCT, NEW DELHI, GOVT OF INDIA
LETTER OF APPOINTMENT
To. Mr. GUDIPATI RANGA NAYAKULU
D.No : 4-2, Kondareddy Palli, H.M. Padu
Prakasam District, Andhra Pradesh. 523227,
Date : 05/10/2025
Subject : Offer of an Appointment
Dear Mr. GUDIPATI RANGA NAYAKULU
With reference to your Application and subsequence interaction with us, we are pleased to inform you that we are offering you the position STATE IN CHARGE (Labour and Poor Communities Development) Andhra Pradesh India, with ID NO : NHRC-AP-G182L This is an official conformation of your appointment with NATIONA HUMAN RIGHTS COUNCIL (NHRC) as per agreed terms and conditions this honour with immediate effective from Date 05th the Day of October 2025
Congratulations on your appointment and we welcome you to National Human Rights council (NHRC) We look forward to years of co-operation and valuable services as non profit agreement.
We wish you all the best for your future endeavours.
Dr. PALAKA. SAMPATH KUMAR. M.B.B.S.,MD.C.LL (Labour Law) NATIONAL CHAIRMAN NATIONAL HUMAN RIGHTS COUNCIL N.H.R.C.
NOTE :- National Chairman and Organisation have the all rights on your appointment. This is a duty where we can serve the needy with out any expectations.
National Administration Office:
D.No: D.No: 24-112-14, Near Jaggu Jn, Kanithi Road, Chinnagantyada, Visakhapatnam, AP - 530044, Contact No: 8247275384, 9059004380
Email: nationalhumanrightscouncil99@gmail.com
Website: www.nhrcindia.org, www.nhrcindia.net /

(కనిగిరి ప్రజలకు చేరువ)

హనుమంతునిపాడు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి రంగనాయకులును రాష్ట్ర లేబర్ మరియు పూర్ కమ్యూనిటీస్ డెవలప్మెంట్ ఇన్చార్జిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియమించింది. ఈ మేరకు నియామక పత్రం అందినట్లు సోమవారం రంగనాయకులు తెలిపారు. కార్మిక, పేద వర్గాల అభివృద్ధి కోసం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రంగనాయకులు తెలిపారు

# చెన్నై రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షు ని సన్మానించిన ఏపీరాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల

కనిగిరి : ప్రజలకి చేరువ ప్రతినిధి





తమిళనాడు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు హుస్సేన్ ని పెరుంబాకంలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం సన్మానించారు ఈ సందర్భంగా కటికల వెంకటరత్నం మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎంతో మందిని ఎన్నికల్లో పాల్గొనేందుకు వారు చేసిన కృషిని ఆయన అభినందించారు అలానే ఇలానే వైసీపీ పార్టీ 2029 ఎన్నికల్లో గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కటికల వెంకటరత్నం ను తమిళనాడు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు హుస్సేన్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తమిళనాడు సేవదల్ జాయింట్ సెక్రటరీ భాను, లోకేష్,నరేందర్ రెడ్డి, గ్రీష్మంత్ రెడ్డి,కిషోర్ రెడ్డి, అలానే కనిగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులుగోన ఇజ్రాయెల్. కొండయ్య. గాబ్రీల్ .బెంజి. ప్రసాద్ .జాఫన్య ఫీలోమాన్, పాల్గొన్నారు

# స్నేహహస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి

కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి



కనిగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు.ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలు డయాలసిస్ చేయించుకునే కిడ్నీ వ్యాధిగ్రస్తులు, పేద ప్రజలకు మా వంతు సేవ అందిస్తమన్నారు. ఆకలితో ఉన్న పేదవారికి ఆహారం ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దిన్, మోహన్ కుమార్,సందీప్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# సుబ్బరత్నంకు స్వచ్ఛ వారియర్ అవార్డు

చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి



కడియం శుభ్రత్నంకు జిల్లా స్వచ్ఛ వారియర్ అవార్డు అందరం పై సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర జిల్లా స్థాయి అవార్డులను ప్రకటించిన విషయం విధితమే ఈ జిల్లా స్థాయి అవార్డులో చీమకుర్తి పురపాలక సంఘమునకు చెందిన పబ్లిక్ హెల్త్ శానిటేషన్ వర్కర్ కడియం సుబ్బరత్నం కు జిల్లాస్థాయి స్వచ్ఛ వారియర్ అవార్డు వరించింది. జిల్లా కలెక్టర్, ఒంగోలు శాసన సభ్యుల చేతుల మీదుగా అందుకోన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి పురపాలక సంఘ కమిషనర్ వై రామకృష్ణ పాల్గొన్నారు.

# నారాయణ స్వామి హుండీ లెక్కింపు

ప్రకాశం ప్రజలకి చేరువ ప్రతినిధి

చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం నారాయణ స్వామి వారి ఆదివారం ఆదాయం రూ.1,90,942 లు వచ్చినట్లు ఈవో నరసింహ బాబు సోమవారం తెలిపారు. దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.82,210లు, ప్రసాదం విక్రయం ద్వారా రూ.37,960లు, అన్నదానానికి వి రూ.53,739లు, పంచామృత అభిషేకానికి రూ.11,033 స్వామివారి శ్రీపాద కానుకల ద్వారా రూ.6000లు ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు.



# నేత్రదానం మహాదానం - ఎమ్మెల్యే జారె

ప్రజలకు చేరువ ప్రతినిధి

దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన కోటగిరి లాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళి అర్పించారు లాలమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదానం నిర్ణయం పట్ల ప్రశంసలు కురిపించారు లాలమ్మ గారి నేత్రాలు ఇద్దరి జీవితాలలో వెలుగులు నింపుతాయని ఇలాంటి సేవా భావం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలవనుందని పేర్కొన్నారు.

# మొగుడంపల్లి మండల్ మరియు కోహిర్ మండల్ కాంగ్రెస్ నేతలతో స్థానిక. మాజీ మంత్రివర్యులు

ప్రజలకు చేరువ ప్రతినిధి



అనిల్ రిపోర్టర్. స్థానికసంస్థల విస్తృత సాయి సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ చంద్రశేఖర్ గారు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి గారు TGIDC మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే మహా సముద్రం ఇక్కడ ఉన్నంత స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో మరెక్కడ ఉండదని స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యంగా ఉండి జరగబోయే విజయం సాధించాలని అన్నారు

# వాన హోరు నల్లవాగు జోరు

ప్రజలకు చేరువ ప్రతినిధి



పైన కురిసిన వర్షాల కారణంగాఉగ్ర రూపందాల్చిన నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావు పల్లి శివారులోని నల్లవాగు. మత్తడి సోమవారం పొంగి పోర్లింది. ఎగువ ప్రాంతంలో కురిసిన భారి వర్షాలతో వాగులోకి వరద నీరు చేరడం తో ఉప్పుగిపోయింది..ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో వాగులోకి వరద నీరు ఉధృతంగా చేరింది. శిదిలావస్థలకు చేరిన మత్తడి వరద ప్రవాహానికి కొట్టుకుపోతుంది అని రైతులు ఆందోళన చెందుతున్నారు.. భారి వరద ధాటికి పలు పంటలు నీట మునిగియి.

## . ఈరోజు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోభారత్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లేబర్ కమిషనర్. నీ రాజా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ప్రజలకు చేరువ ప్రతినిధి



కార్మిక సంఘాల సమాఖ్య IFTU జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మిట్ చేయాలని స్కీమ్ వర్కర్లను ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ సాంఘిక భద్రతను గ్యారంటీని అమలు చేయాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నీరజ మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలి

# నేడు ఆకాశంలో అద్భుతం.. కనువిందు చేయనున్న సూపర్ మూన్.

ప్రజలకు చేరువ ప్రతినిధి



చంద్రుడు ఇవాళ, రేపు సూపర్ మూన్‌గా కనువిందు చేయనున్నాడు. భూమి చుట్టూ తిరుగుతూ చంద్రుడు కొన్నిసార్లు సమీపంగా వస్తాడు. దీంతో ఈ రెండు రోజుల్లో పౌర్ణమి రోజు కనిపించే చంద్రుడి కంటే అధిక సైజులో కనిపించి వెలుగులు పంచనున్నాడు. నేడు 14 శాతం సైజు, 30 శాతం వెలుగుతో అధికంగా కనిపించనున్నట్లు సమాచారం. అలాగే నవంబర్, డిసెంబర్ నెలల్లో మరో రెండు సూపర్ మూన్‌లు దర్శనమివ్వనున్నట్లు చెబుతున్నారు....

# స్వచ్ఛ వారియర్ అవార్డు అందుకున్న నాగేశ్వరరావు

పొదిలి ప్రజలకు చేరువ ప్రతినిధి




స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరపున స్వచ్ఛ వారియర్ అవార్డులను సోమవారం ఒంగోలులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది.

జిల్లా కలెక్టర్ రాజబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ చేతులమీదుగా స్వచ్ఛ వారియర్ అవార్డును పొదిలిలో పారిశుద్ధ్య కార్మికుడు గాలిముట్టి నాగేశ్వరావు స్వచ్ఛ వారియర్ అవార్డును అందుకున్నారు. పొదిలి మున్సిపల్ కమిషనర్ కె. ఎల్. ఎన్. రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు, మేనేజర్ షేక్షావలి అవార్డు అందుకున్న బాప్టిస్ట్ పాలెంనకు చెందిన గాలిముట్టి నాగేశ్వరావును అభినందించారు

# పిడిఎస్యూని మహాసభలకు పిలుపు

**- వరంగల్‌లో డిసెంబర్ 10-12 మధ్య రాష్ట్ర 23వ మహాసభలు**

ప్రజలకు చేరువ ప్రతినిధి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ నాయకుడు పీ. మహేష్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ 1970 దశకంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భగత్‌సింగ్, చేగువేరా స్ఫూర్తితో ప్రారంభమైన విద్యార్థి ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా తిరుగులేని శక్తిగా నిలిచిందన్నారు. సమాన విద్య, సమసమాజ స్థాపనే పిడిఎస్యూకి లక్ష్యమని, రాజ్యహింసకు ప్రాణత్యాగం చేసిన జార్జిరెడ్డి, జేసీఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి వంటి వీరుల త్యాగాలు ఈ ఉద్యమానికి ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020తో ఉన్నత విద్యను కార్పొరేట్ వర్గాలకు అప్పగిస్తోందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిలో విఫలమైందని వారు విమర్శించారు. విద్య, ఉపాధి, వైద్యం పేదలకు అందనంత దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే పిడిఎస్యూకి రాష్ట్ర 23వ మహాసభలు ఈ




ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలుస్తాయని, ఈ సభల్లో విద్యార్థి ఉద్యమానికి కొత్త దిశ నిర్దేశం చేస్తామని తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలను పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్నారావు రాజేశ్వర్, శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మస్తాన్, కోశాధికారి కూతాటి రాణా ప్రతాప్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, నాయకులు ప్రకాశ్ రాజ్, సూర్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 54 నెలలు గడుస్తున్న అందని ప్రోత్సాహాలు

**- ప్రోత్సాహక నిధులకై ఎదురుచూస్తున్న సర్పంచ్లు**
**- ఏకగ్రీవ పంచాయతీలకు దక్కని ఫలితం**

చీడికాడ

ప్రజలకి చేరువ ప్రతినిధి

సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహాలు అందిస్తామని అప్పటి ప్రభుత్వం అధికారులు ప్రకటించిన విషయం విధితమే. ప్రభుత్వ ప్రకటన చూసి ప్రోత్సాహం అందిస్తే పంచాయతీలు అభివృద్ధి పరచుకోవచ్చని గ్రామస్తులు భావించి పోటీ లేకుండా ఏకగ్రీవంగా సర్పంచ్ కొన్ని పంచాయితీలు ఎంపిక చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో 23 పంచాయతీలు ఉండగా ఐదు పంచాయతీలకు ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవంగా సర్పంచ్లను ఎన్నుకున్నారు. జేబీపురం, సర్పంచ్ గా గొల్లవిల్లి చిన్నమ్మలు, దండి సురవరం కోన అర్జున, సిరి జామ్ కన్నూరు సత్యవతి,పెద గోగాడ పైలా అచ్చయమ్మ, అడవిల అగ్రహారం సలాది లక్ష్మి. లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది పంచాయతీ అభివృద్ధి పరచుకోవచ్చని సర్పంచులు ఎదురుచూస్తూనే ఉన్నారు. ఒక్కొక్క పంచాయతీకి జనాభా ప్రాతిపదికన 4నుండి సుమారు ఆరు లక్షల వరకు ప్రోత్సాహకాలు అందాల్సి ఉంది. నేటికీ సుమారు 4 సంవత్సరాల 6 నెలలు




పూర్తవుతున్న ఇప్పటివరకు ప్రోత్సహక నిధులు అందించలేదు. దీంతో చీడికాడ మండలం లోని అయిదుగురు సర్పంచులు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ ను కలిసి తక్షణమే నిధులు అందించాలనీ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

# సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్

**- ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి**

కందుకూరు

ప్రజలకి చేరువ ప్రతినిధి

టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం సూపర్ జీఎస్టీ., సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ, జిఎస్టి 2. 0 లో విద్యారంగంనకు సంబంధించిన స్టేషనరీ, పలు వస్తువులు, యంత్రాలు, యంత్ర పరికరాలపై భారీగా పన్ను



ఉపశమనం కలిగిందన్నారు . విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలపై ఎటువంటి పన్ను లేదన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ప్రస్తుతం రెండు స్లాబులకు కుదించడం, పన్ను శాతాన్ని తగ్గించడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి విరివిగా పెరుగుతుందని ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి విద్యార్థులకు తెలిపారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రమారమి .8000 నుండి 9000. కోట్లు, కేంద్ర ప్రభుత్వానికి సాలీన 1.లక్ష కోట్లకు పైగా ఆదాయం తగ్గుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జీఎస్టీ ని తగ్గించాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. హజరత్తయ్య, వాణిజ్య శాస్త్రఅధ్యాపకులు చుండూరి బాబురావు, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు ఎం. మాలకొండయ్య పాల్గొని జీఎస్టీ పై విద్యార్థులకు పరిపూర్ణంగా అవగాహన కల్పించారు.

# వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు పండిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు

**- 10 గంజాయి మొక్కలు స్వాధీనం, పోలీస్ స్టేషన్ లో ఇద్దరిపై కేసు నమోదు**

ప్రజలకు చేరువ ప్రతినిధి

జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు సిర్పూర్ (యు) మండలం కోహినూర్ (కె) గ్రామంలో గంజాయి మొక్కలు పండిస్తున్నారని విశ్వసనీయ సమాచారం తో తక్షణమే దాడి నిర్వహించి తనిఖీ చేపట్టగా,వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్ తెలిపారు.

**వారి వివరాలు:**

1. మేస్రం జుగధిరావు,( తండ్రి పేరు సీతారాం, వయస్సు 48 సంవత్సరాలు, నివాసం: కోహినూర్ (కె) గ్రామం, సిర్పూర్ (యు) మండలం. (గంజాయి మొక్కలు 6)2. మేస్రం గంగారాం, (తండ్రి పేరు భీంరావు, వయస్సు 65 సంవత్సరాలు, నివాసం: కోహినూర్ (కె) గ్రామం, సిర్పూర్ (యు) మండలం(గంజాయి మొక్కలు- 4)

ఈ ఇద్దరు తమ వ్యవసాయ భూముల్లో అక్రమంగా మొత్తం 10 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు గుర్తించారు.టాస్క్ ఫోర్స్ బృందం గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని,నిందితులను సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, పోలీస్ స్టేషన్ లో వీరిపై ఏఎస్ఐ గంగారం కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐపీఎస్ మాట్లాడుతూ..జిల్లా పరిధిలో గంజాయి వంటి మాదకద్రవ్యాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నమని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులపై కఠినమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.గంజాయి లేదా మాదకద్రవ్యాలు లాంటి సమాచారం తెలిస్తే వెంటనే 8712670551 లేదా





డయల్ 100 కు సమాచారం అందించాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్,సిబ్బంది దేవేందర్,సంజీవ్ లు పాల్గొన్నారు.

# యూరప్‌కు రాజాసాబ్



'ది రాజాసాబ్'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు ప్రభాస్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మారుతి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్ దత్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఈ వారం నుంచి యూరప్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనుంది. దీనికోసం చిత్ర బృందం ఇప్పటికే అక్కడికి చేరుకుంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా నాయకానాయికలపై రెండు పాటలు చిత్రీకరించనున్నారు. ఇక మరోవైపు ఈ చిత్ర నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రొమాంటిక్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ రెండు కోణాలున్న పాత్రలో అలరించనున్నారు. ఇది వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు.

# ఆ సినిమా తప్పించుకోవడానికి చాలా ప్రయత్నించా.. కానీ: నాగచైతన్య




'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుగులు ఉంటాయని నాగచైతన్య చెప్పారు. వాటి నుంచి నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు.'మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. "నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' సినిమా షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పా" "తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించా" అని నాగచైతన్య చెప్పారు.

# వాటి నుంచి కూడా స్ఫూర్తి పొందండి: సమంత



సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండే హీరోయిన్‌లలో సమంత ముందు వరుసలో ఉంటారు. ఏ సందర్భంలోనైనా అభిమానులను పలకరిస్తూ వారితో కలిసిపోతుంటారు. తాజాగా ఆమె తన ఇన్‌స్టాలో ఫాలోవర్స్‌తో ముచ్చటించారు. వారు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఆసక్తికర సమాధానమిచ్చారు.

మీ జీవితాన్ని మార్చిన కొటేషన్‌ను చెప్పండి?

**సమంత:** మనల్ని ఇబ్బందిపెట్టే ప్రతి విషయం మనకు పాఠం నేర్పుతుంది. అలాంటి వాటినుంచి కూడా ఏదో ఒకటి నేర్చుకోండి.

విద్యార్థులు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి?

**సమంత:** నేను విద్యార్థి దశ దాటి చాలా రోజులైంది. కానీ, ప్రస్తుతం స్టూడెంట్స్ ఎంత ఒత్తిడికి గురవుతున్నారో వింటూనే ఉన్నాను. దానికి దూరంగా ఉండండి. చదువు ఎంత ముఖ్యమో.. మన స్నేహాలు కూడా అంతే ముఖ్యం. మంచి వారితో స్నేహం చేయండి. నేను నేర్చుకున్న చదువుతో పాటు అప్పటి స్నేహితులే నాకు ఇప్పుడు ధైర్యాన్నిస్తున్నారు.

తర్వాత తెలుగు ప్రాజెక్ట్ ఏంటి?

**సమంత:** మా ఇంటి బంగారం. ఈ నెలలో దీని షూటింగ్ ప్రారంభమవుతుంది.

ఈశా ఫౌండేషన్ అంటే ఎందుకు ఇష్టం?

**సమంత:** అది నాకు మరో ఇంటితో సమానం. అక్కడికి వెళ్తే నాకు చాలా ప్రశాంతంగా అనిపిస్తుంది.

ఆరోగ్య సమస్యలతో నటనకు కొంతకాలం విరామం ఇచ్చిన సమంత ఇండస్ట్రీలో మళ్లీ యాక్టివ్‌గా ఉంటున్న సంగతి తెలిసిందే. 'సిటడెల్: హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో గతేడాది యాక్షన్ చూపిన ఆమె.. ఇటీవల 'శుభం'లో అతిథి పాత్రలో థ్రిల్ పంచారు. 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో ప్రస్తుతం నటిస్తున్నారు. గతేడాది తన పుట్టినరోజు నాడు 'మా ఇంటి బంగారం' సినిమాను ప్రకటించారు. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం.

# గృహిణులమని గర్వంగా చెప్పండి -అమితాబ్ బచ్చన్



బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరించే కౌన్ బనేగా కరోడ్ పతి (కేబీసీ). తాజాగా ఈ కార్యక్రమంలో అమితాబ్ మహిళను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంటిని చక్కబెట్టడం ఎంత కష్టమో పురుషులందరికీ కొవిడ్ సమయంలో అర్థమైందన్నారు. "ఈ కార్యక్రమానికి వచ్చిన చాలామంది మహిళలను మీరు ఏం చేస్తుంటారని అడిగినప్పుడు.. 'నేను గృహిణిని' అని చిన్నగా చెబుతారు. అదేం తప్పు కాదు.. గర్వంగా, పెద్దగా చెప్పాల్సిన విషయం. ఒక ఇంటిని చక్కబెట్టే యజమానిగా గర్వపడాల్సిన విషయమది. భర్త, పిల్లలు, అందరికీ వంట చేయడం, వేళకు అన్ని పనులు చేయడం అంత తేలికైన పనికాదు. కొవిడ్ సమయంలో పురుషులు చాలామందికి ఈ విషయం అర్థమైంది. లాక్‌డౌన్ కారణంగా ఇంట్లో ఉన్నవారికి ఆ పనులు చేయడం ఎంత కష్టమో తెలిసింది" అని బిగ్ బీ అన్నారు. అమితాబ్ మాటలకు వేదిక మొత్తం చప్పట్లతో మారుమోగింది.

**భారత్ జట్టును అభినందించిన అమితాబ్..**
మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్ సత్తా చాటిన విషయం తెలిసిందే. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 88 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. మ్యాచ్ అనంతరం అమితాబ్ భారత్ జట్టును అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అని అభినందించారు.

# హిందీలోకి కృతిశెట్టి?



దక్షిణాదిలో వైవిధ్యమైన కథలతో అదరగొడుతూనే.. మరోవైపు అవకాశం వచ్చినప్పుడల్లా బాలీవుడ్‌లో కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు మన సినీతారలు. ఇప్పుడీ బాటలోనే అడుగులు వేయడానికి ముస్తాబవుతోంది కథానాయిక కృతి శెట్టి. 'ఉప్పెన', 'బంగార్రాజు' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో ఓ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ సినిమా కోసం ప్రముఖ హిందీ నటుడు గోవిందా కుమారుడైన యశ్వర్ధన్ అహుజాతో తెరను పంచుకోనుందట కృతి. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని రూపొందించనుందని, దీనికి సాజిద్ ఖాన్ దర్శకత్వం వహించే అవకాశాలు ఉన్నాయని బాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. దక్షిణాదిలో మంచి విజయాన్ని అందుకున్న ఓ సినిమాకి రీమేక్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు, త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఈమె 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంతో బిజీగా ఉంది.

# అందమైన జ్ఞాపకాలివి

80ల తరం నాటి దక్షిణాది, ఉత్తరాది సినీ తారలంతా ప్రతి ఏటా రీయూనియన్ వేడుకలు నిర్వహించుకుంటున్న సంగతి తెలిసిందే. ఈసారి ఆ వేడుక చెన్నైలో జరగ్గా.. దానికి సంబంధించిన ఫొటోల్ని కథానాయకుడు చిరంజీవి సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ఇవి తమకెప్పటికీ అందమైన జ్ఞాపకాలని తెలిపారు. "80ల నాటి నా ప్రియమైన మిత్రులతో ప్రతి రీయూనియన్ మధుర జ్ఞాపకాలతో నిండిన వీధిలో ఓ సరదా నడకలా ఉంటుంది. బోలెడన్ని నవ్వులు, జ్ఞాపకాలతో దశాబ్దాలుగా కొనసాగుతున్న విడదీయరాని బంధమిది. ఈసారి ఎన్నో అందమైన జ్ఞాపకాలు, మరెన్నో నవ్వులతో వేడుక ఆనందంగా సాగింది. మేము ఎన్నిసార్లు కలిసినా ప్రతి రీయూనియన్ మా తొలి సమావేశమన్నట్లుగానే.. కొత్తగా, సంతోషకరంగా ఉంటుంది" అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు చిరు. శనివారం రాత్రి చెన్నైలో జరిగిన ఈ వేడుకలో చిరంజీవి, వెంకటేశ్, జాకీ ష్రాఫ్, శరత్ కుమార్, భానుచందర్, నరేశ్ వీకే, రమ్యకృష్ణ, రాధ, రాజ్‌కుమార్ సేతుపతి, జయరామ్, సురేశ్, సుమలత, జయసుధ, ప్రభు, మీనా ఖుష్బూ, నదియా, రెహమాన్, సుహాసిని, రేవతి.. ఇలా 31మంది తారలు పాల్గొన్నారు.

# హారర్ కామెడీ చిత్రంలో యామి?

ఈ మధ్యకాలంలో 'ఆర్టికల్ 370', 'ఓఎమ్‌జీ 2' లాంటి శక్తిమంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది బాలీవుడ్ నాయిక యామీ గౌతమ్. త్వరలో 'హక్' అనే చిత్రంతో తెరపైకి రాబోతున్న ఆమె.. ఇప్పుడు మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ 'నయా నవేలి' అనే సినిమాని తెరకెక్కిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా యామిని ఎంపిక చేసిందట చిత్రబృందం. "భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్న హారర్ కామెడీ చిత్రమిది. మొదట్లో ఇందులో హీరోయిన్‌గా కృతి సనన్‌ని అనుకున్నారు. కొన్ని కారణాలతో ఆమె స్థానంలో యామిని తీసుకున్నారు. సవాలుతో కూడిన ఈ పాత్రకు యామి మాత్రమే సరిగ్గా సరిపోతుందని ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది ఆఖర్లో సెట్స్‌పైకి వెళ్లనుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

